# మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌పై
# ఫేక్ ప్రచారం..



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట


సోమవారం, జూలై 13, 2026 పేజీలు : 4


## పోలీసులకు బీఆర్ఎస్ పట్టణ నాయకుల ఫిర్యాదు




మహబూబ్‌నగర్, 12 జూలై (ప్రజా జ్యోతి బ్యూరో): మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ మహబూబ్‌నగర్ నియోజకవర్గాన్ని వీడి శేర్లింగంపల్లి లేదా రాజేంద్రనగర్ నియోజకవర్గాలకు వెళ్తున్నారంటూ "యు టివి" యూట్యూబ్‌లో ప్రసారమైన కథనం పూర్తిగా అవాస్తవమని, ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేసిన ఫేక్ న్యూస్ అని బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ పట్టణ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం మొదటి పట్టణ సీఐ అప్పయ్యకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చివరి రక్తబొట్టు వరకు మహబూబ్‌నగర్ నియోజకవర్గం నుంచే ప్రజలకు సేవ చేస్తారని స్పష్టం చేశారు. ఆయన 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్నారని తెలిపారు. బీసీలు, రైతులు, నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నందుకే కొందరు కుట్రపూరితంగా ఆయనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారనే అనుమానం వ్యక్తం చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం శ్రీనివాస్ గౌడ్ ప్రతిష్ఠను,

## నాగర్ కర్నూల్ కు మల్టీపర్పస్
# ఆడిటోరియం మంజూరు

-మూడు కోట్లు కేటాయించిన ప్రభుత్వం -ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి




## ఘనంగా జనరల్ మర్చంట్ నూతన భవనం
# ప్రారంభోత్సవం

-40 ఏళ్ల ప్రస్థానానికి చిరస్మరణీయ ఘట్టం
-సభ్యుల ఐక్యతకు ప్రతీకగా నూతన భవనం
-గౌరవ అధ్యక్షుడు మిడిదొడ్డి శ్యాంసుందర్



# సర్వే గడువులోగా పూర్తి చేయాలి

## ఆర్డీవో బన్సీలాల్

చిన్నంబావి,జూలై 12 (ప్రజాజ్యోతి)

ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా సర్వే పనులను పూర్తి చేయాలని.కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని చిన్నంబావి మండలంలో ఆదివారం ఆర్డీవో బన్సీలాల్ పర్యటించారు, పెద్దమారూర్, దగడపల్లి,అమ్మాయిపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పరిశీలించారు. సర్వే పనులను పరిశీలించి బీఎల్ఓలకు అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటి వివరాలను క్షుణ్ణంగా నమోదు చేసి, పారదర్శకంగా సర్వే నిర్వహించాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. తప్పుడు సమాచారం నమోదు చేయడం లేదా నిర్లక్ష్యంగా సర్వే నిర్వహిస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని, సందేహాలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారుల సూచనలు తీసుకుని ముందుకు సాగాలని ఆర్డీవో బన్సీలాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, శ్రీనివాస్,గిర్దావర్ కురుమూర్తి, శ్రీశైలం, అంగన్‌వాడీ టీచర్లు, బీఎల్ఓలు,




### నాగర్ కర్నూల్ కు మల్టీపర్పస్

# ఆడిటోరియం మంజూరు

నాగర్ కర్నూల్ : 12 జులై (ప్రజా జ్యోతి)
నాగర్‌కర్నూల్ పట్టణంలో అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేట్ అధికారిక కార్యక్రమాలు,సాంస్కృతిక ప్రదర్శనలు,సమాజ ప్రయోజన కార్యక్రమాలనిర్వహణ కోసం ఒక అత్యాధునిక మల్టీపర్పస్ ఆడిటోరియం ఏర్పాటు కాబోతోంది.ఈ మేరకు రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జీవో నెంబర్ 203 తో మూడు కోట్ల నిధులను మంజూరు చేశారని ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి తెలిపారు. పట్టణంలో సరైన వేదిక లేక ప్రజలు,అధికారులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే కూచుకుళ్ల
రాజేష్ రెడ్డి మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి ఆడిటోరియం నిర్మాణ ప్రాధాన్యతను వివరించగాఇందుకోసం ప్రభుత్వ భూమిని కూడా గుర్తించి, నిధులు మంజూరు చేయాలని కోరగా ఎమ్మెల్యే విజ్ఞప్తి పై సానుకూలంగా స్పందించిన మంత్రితక్షణమే నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మల్టీపర్పస్ ఆడిటోరియంఅందుబాటులోకి వస్తే నియోజకవర్గ ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు,సాంస్కృతిక కళాకారు
లకు గౌరవప్రదమైన వేదిక లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.తమ అవసరాన్ని గుర్తించి నిధులు మంజూరు చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు

### ఘనంగా జనరల్ మర్చంట్ నూతన భవనం

# ప్రారంభోత్సవం



నాగర్‌కర్నూల్ : జూలై 12 (ప్రజా జ్యోతి)
నాగర్‌కర్నూల్ జర్నల్ మర్చంట్ అసోసియేషన్‌నూతన భవనం సభ్యుల సమిష్టి కృషి,ఐక్యత,సవాభావానికి ప్రతీకగా నిలిచిందని అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు మిడిదొడ్డి శ్యాంసుందర్ అన్నారు. దాదాపు 40 సంవత్సల వ్యాపారవేత్తల ఐక్యతను పెంపొందిస్తూ సేవలందిస్తున్న అసోసియేషన్ కు
సొంత భవనం నిర్మాణం కావడం చారిత్రాత్మక ఘట్టమని అన్నారు.ఆదివారం జరిగిన నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి మీడిదొడ్డి శ్యాంసుందర్ ముఖ్య అతిథిగా హాజరైన జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం రిబ్బన్ కట్ చేసి నూతన భవనాన్ని ప్రారంభించి శ్రీమన్నారాయణ అర్చకులతో నిర్వహించిన పూజ కార్యక్రమంలోసభ్యులు పాల్గొన్నారు.అనంతరం శ్యాంసుందర్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా సభ్యులు ఒక కుటుంబంలా కలిసి మెలసి వ్యాపారాలను నిర్వహిస్తూ అసోసియేషన్ అభివృద్ధికి చేసిన కృషి
అభినందనీయమని అన్నారు.స్థల సేకరణ నుంచి భవన నిర్మాణం పూర్తయ్యే వరకు పలువురుసభ్యులు ధన,శ్రమ,సలహా రూపంలో అందించిన సహకారమే నేడు ఈ కలను సాకారం చేసిందని,గత నాల్గు దశాబ్దాలుగా సామాజిక కార్యక్రమాలు, వ్యాపార వర్గాల సమస్యలను పరిష్కరించడంలో అసోసియేషన్ ప్రధాన పాత్ర పోషించిందని గుర్తు చేస్తూ ఇదే ఐకమత్యం,స్నేహభావంతో ముందుకు సాగుతూ నాగర్ కర్నూల్ అసోసియేషన్ జిల్లా
లోనే ఆదర్శ సంఘంగా నిలవాలని సభ్యులను కోరారు.భవన నిర్మాణానికి విశేషంగా కృషిచేసిన భవన నిర్మాణ కమిటీ సభ్యులతో పాటు ప్రస్తుత కమిటీ అధ్యక్షుడు ముస్తాఖ్ అహ్మద్,కార్యదర్శి ఆనంద్ సాయి,కోశాధికారి రాంప్రసాద్,పీఆర్వో బాదం పరమేశ్,కార్యవర్గ సభ్యుల్ని శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో
జనరల్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు,
వ్యాపారవేత్తలు,ప్రముఖులు పాల్గొని నూతన భవన ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

# మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌పై ఫేక్ ప్రచారం..

విశ్వసనీయతను దెబ్బతీయాలనే దురుద్దేశంతోనే ఈ కథనాన్ని ప్రసారం చేశారని ఆరోపించారు. కనీస జర్నలిస్టు విలువలు పాటించకుండా, శ్రీనివాస్ గౌడ్ వివరణ తీసుకోకుండానే తప్పుడు వార్తను ప్రసారం చేయడం బాధ్యతారాహిత్యమని పేర్కొన్నారు. సంబంధిత ఫేక్ కథనాన్ని, దానికి సంబంధించిన డిజిటల్ లింకులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. తెలియక కొందరు తమ సోషల్ మీడియా ఖాతాల్లో ఆ వీడియోను షేర్ చేసి ఉంటే వెంటనే తొలగించాలని సూచించారు. తప్పుడు వార్తలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసే వారిపైనా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
సీఐ అప్పయ్యకు ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, కార్పొరేటర్ నవకాంత్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గణేష్, సుధాకర్, అప్సర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# సీతారామాంజనేయ ఆలయ నిర్మాణానికి రూ.1 లక్ష విరాళం

పాన్ గల్.. జులై12
మండల కేంద్రంలో నిర్మిస్తున్న సీతారామాంజనేయ ఆలయ పునః నిర్మాణానికి పాన్ గల్ ఉన్నత పాఠశాలకు చెందిన 1995-96 సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆలయ కమిటీ సభ్యులకు రూ.1 లక్ష రూపాయలు విరాళం అందజేశారు ఆదివారం ఆలయ సమీపంలో నూతనంగా నిర్మించిన వ్యాపార సముదాయాల ప్రారంభోత్సవం సందర్భంగా పూర్వ విద్యార్థులు లక్ష రూపాయలని విరాళాన్ని అందజేసి భక్తిని స్నేహభావాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పూర్వ విద్యార్థులను అభినందించారు... ఫోటో రైట్ అప్... ఆలయ పునర్ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు



# గర్భిణీ మహిళ కడుపునుండి మూడు కిలోల కణితి తొలగింపు

### -స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ నీరజారెడ్డి





నగర్ కర్నూల్ : జులై 12 (ప్రజా జ్యోతి)
చిన్నంబావి మండలం కొప్పునూరు గ్రామానికి చెందిన 5 నెలల మొదటి గర్భవతి శ్రీజ తీవ్రమైన కడుపు నొప్పితో నాగర్ కర్నూలు పట్టణంలోని శ్రీశివ నర్సింగ్ హోమ్ కు రావడంతో స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్.నీరజారెడ్డి వివిధ పరీక్షలు జరిపి,అండాశయంలో మూడు కిలోల కణితి ఉన్నట్లు గుర్తించి ఆదివారం గర్భిణీకి ఆపరేషన్ చేసి మూడు కిలోల కణతిని తొలగించి,ఐదు నెలల గర్భాన్ని యధా విధంగా కొనసాగించాలని సూచించారు.ఈ విధమైన కణతి వేల మందిలో ఒకరికి టొరిషన్ ఆఫ్ లార్జ్ ఓరియన్ సిస్ట్ కలిగి ఉంటారని తెలిపారు.కనితి తొలగించి గర్భాన్ని సురక్షితం ఉంచిన వైద్యరాలిని ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఆపరేషన్లో డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి,డాక్టర్ గౌతమ్,సిబ్బంది
సాయికృష్ణారెడ్డి,అనిత,శ్రీదేవి,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ టాపర్‌గా నిలిచిన సాయి ప్రియకు విజయ టైప్ ఇన్‌స్టిట్యూట్‌లో ఘన సన్మానం

జడ్చర్ల, 12 జూలై (ప్రజా జ్యోతి ):
జడ్చర్ల పట్టణంలోని విజయ టైప్ ఇన్‌స్టిట్యూట్‌కు చెందిన విద్యార్థిని కుమారి సాయి ప్రియ రాష్ట్ర స్థాయి టైప్‌రైటింగ్ పరీక్షల్లో స్టేట్ టాపర్‌గా నిలిచి సంస్థకు, జడ్చర్లకు గుర్తింపు తీసుకురావడంతో ఆమెను ఇన్‌స్టిట్యూట్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్స్ భూమిక, గోపీ ఆధ్వర్యంలో సాయి ప్రియకు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి ఆమె విజయాన్ని ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్స్ మాట్లాడుతూ, సాయి ప్రియ సాధించిన విజయం ఆమె కృషి, పట్టుదల, క్రమశిక్షణకు నిదర్శనమని కొనియాడారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని ఇతర విద్యార్థులు కూడా కష్టపడి చదివి ఉన్నత విజయాలు సాధించాలని సూచించారు. తమ ఇన్‌స్టిట్యూట్ నుంచి స్టేట్ టాపర్ రావడం ఎంతో గర్వకారణమని, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులను రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూట్ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, సాయి ప్రియ కుటుంబ సభ్యులు పాల్గొని ఆమెను అభినందించారు.



# ప్రమాద బాధితుడికి రూ.70 వేల అండ

### మానవత్వం చాటుకున్న అంబేద్కర్ యువజన సంఘం..
### ప్రమాద బాధితుడికి రూ.70 వేల ఆర్థిక సాయం



చిన్నంబావి , జూలై 12 (ప్రజా జ్యోతి)
ఆపదలో ఉన్న వ్యక్తికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని మరోసారి నిరూపించింది పెద్దమారూర్ అంబేద్కర్ యువజన సంఘం. విద్యుత్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువకుడికి సంఘం సభ్యులు రూ.70 వేల ఆర్థిక సాయం అందించి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. చిదంబవి మండలం పెద్దమారూర్ గ్రామానికి చెందిన దారా శ్రీనివాసులు కుమారుడు దారా దినేష్ కొద్ది రోజుల క్రితం విద్యుత్ స్తంభంపై పనిచేస్తుండగా 11 కేవీ విద్యుత్ తీగ తగలడంతో తీవ్ర కరెంట్ షాక్‌కు గురై స్తంభంపై నుంచి కిందపడిపోయాడు. ఈ ప్రమాదంలో వెన్నెముక విరిగి తీవ్ర గాయాలపాలయ్యాడు. అత్యవసర శస్త్రచికిత్సకు సుమారు రూ.2 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు సూచించడంతో విషయం తెలుసుకున్న అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు గ్రామస్థుల సహకారంతో రూ.70 విరాళాన్ని సేకరించారు. అనంతరం గచ్చిబౌలిలోని గమన్ ఆస్పత్రికి వెళ్లి దినేష్‌ను పరామర్శించి కుటుంబ సభ్యులకు ఆ మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు బిజ్జ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇచ్చిన "పే బ్యాక్ టూ సొసైటీ " సందేశాన్ని ఆచరణలో పెడుతూ విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాల్లో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. గతంలో కూడా 2018లో దారా భీముడు వైద్యానికి రూ.88 వేల, 2019లో గడ్డం కురుమయ్య (సూపర్ మ్యాన్)కు రూ.42 వేల, 2023లో క్యాన్సర్‌తో బాధపడుతున్న దాసరి చిన్న కొమ్ములయ్యకు రూ.65,500 ఆర్థిక సాయం అందించినట్లు గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా అవసరమైన వారికి ఇదే తరహా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. సహకరించిన ప్రతి దాతకు సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి అన్నల్ దాస్ నాగరాజు, సలహాదారులు దాసరి లక్ష్మణ్, గడ్డం స్వాతిముత్యం, గడ్డం శ్రీహరి, ములే రామకృష్ణ, ఎస్ఎస్‌డీ అధ్యక్షుడు ములే వెంకటస్వామి, జీహెచ్ఎంసీ క్లాస్-1 కాంట్రాక్టర్ అన్నల్ దాస్ మధుసూదన్, టౌన్ ప్లానింగ్ అధికారి అన్నల్ దాస్ కుమార్, సబ్ ఇంజనీర్ ఎద్దుల మద్దిలెట్టి, సీనియర్ అసిస్టెంట్ ధారా మధు, బాపన్‌పల్లి రవికుమార్, ధారా బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు. దినేష్ కుటుంబ సభ్యులు సంఘం సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఈనెల 27న,అరుణాచలగిరి ప్రదక్షిణకు ప్రత్యేక ఆర్టీసీ బస్సు

### డిపో మేనేజర్ యాదయ్య



నాగర్ కర్నూల్ :
జూలై 12 (ప్రజా జ్యోతి)
నాగర్ కర్నూల్ డిపో నుంచి అరుణాచలగిరిప్రదక్షణకు యాత్రకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ యాదయ్య ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 27న,ఉదయం 7-00గంటలకు బస్సు బయలుదేరి 30న,తేదిన తిరుగు ప్రయాణం అవుతుందని,టికెట్ చార్జీలు పెద్దలకు 3,600 చిన్నపిల్లలకు రూ.2,400 నిర్ణయించి అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని. వివరాలకు 9885042895-9490411591లో సంప్రదించాలని డి.ఎమ్ తెలిపారు.

# కొల్లాపూర్- పెబ్బేర్ రూట్ లో కిక్కరిసిన ప్రైవేట్ బస్సులు.

### ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆర్టీసీ అధికారులు.

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్



కొల్లాపూర్- పెబ్బేరు, పెబ్బేర్ నుండి కొల్లాపూర్ రహదారి పైన నడిచే కొన్ని ప్రైవేటు బస్సులలో రోజుకు రోజుకు ప్రయాణికుల రద్దీ పెరుగుతుందని ప్రజలు అంటున్నారు. సీటింగ్ సామర్థ్యానికి మించి ప్రయాణికులు బస్సులలో నిలబడెందుకు కూడా స్థలం లేకుండా ప్రయాణం సాగుతున్నదంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అధిక రద్దీ కారణంగా ప్రైవేటు బస్సు డ్రైవర్లు తీవ్ర ఒత్తిడితో డ్రైవింగ్ నడపాల్సి వస్తుందన్నారు. బ్రేక్ వ్యవస్థ క్లచ్ ప్లేట్లు టైర్లు మైలేజ్ వంటి కీలక భాగాలపై అదనం భారం పడే అవకాశం ఉందని ప్రైవేట్ బస్సు యజమానులు వాపోతున్నారు అత్యవసర పరిస్థితిలో ప్రమాదాలు పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని కొల్లాపూర్ నుండి పెబ్బేరు రూట్ లో అదనపు బస్సులు నడపాలని ప్రైవేట్ బస్సుల్లో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకుండా రవాణా శాఖ అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు

# ప్రశాంతంగా ముగిసిన కేజీబీవీ యంగ్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రవేశ పరీక్ష



మహబూబ్‌నగర్, 12 జూలై (ప్రజా జ్యోతి బ్యూరో):
మహబూబ్‌నగర్ జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల (కేజీబీవీ)లో ఆరో తరగతిలో ప్రవేశం పొందిన విద్యార్థులకు యంగ్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ప్రవేశం కల్పించేందుకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసిందని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఐ. విజయకుమారి తెలిపారు.
ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మూడు పరీక్షా కేంద్రాల్లో పరీక్ష నిర్వహించారు. మహబూబ్‌నగర్ అర్బన్ కేజీబీవీ కేంద్రంలో 103 మందికి గాను 67 మంది, మహబూబ్‌నగర్ రూరల్ కేజీబీవీ కేంద్రంలో 119 మందికి గాను 71 మంది, భూత్పూర్ కేజీబీవీ కేంద్రంలో 97 మందికి గాను 76 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. మొత్తం 319 మంది అభ్యర్థులకు గాను 214 మంది పరీక్ష రాశారు.
పరీక్షల నిర్వహణకు నియమించిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు, అబ్జర్వర్లు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, ఇన్విజిలేటర్లు సమన్వయంతో పనిచేసి పరీక్షను ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా నిర్వహించారు. పరీక్ష రాసే విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు ఏఎన్ఎంలను కూడా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలను జీఈసీఓ అసరా ఖాద్రీ, మహబూబ్‌నగర్ అర్బన్ మండల విద్యాధికారి లక్ష్మణ్ సింగ్, మహబూబ్‌నగర్ రూరల్ మండల విద్యాధికారి కృష్ణయ్య, భూత్పూర్ మండల విద్యాధికారి ఉషారాణి పరిశీలించారు. అలాగే చీఫ్ సూపరింటెండెంట్లు రామచందర్, వెంకట్రాములు, యాదయ్య, డిపార్ట్‌మెంట్ అధికారులు శ్రీనివాసులు, వెంకటరెడ్డి, శ్రీకాంత్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లు శంకరమ్మ, సువర్ణ, ప్రశాంతి తదితరులు పరీక్షల నిర్వహణలో పాల్గొన్నారు.
పరీక్ష అనంతరం ప్రశ్నపత్రాలు, సంబంధిత రికార్డులను జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలోని కస్టోడియన్ విభాగంలో భద్రపరిచినట్లు తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష జవాబు పత్రాల మూల్యాంకనం జూలై 14న మహబూబ్‌నగర్ మోడల్ బేసిక్ హైస్కూల్‌లో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఐ. విజయకుమారి వెల్లడించారు.

# ఎన్యూమరేషన్ ఫారాలను సకాలంలో పూర్తి చేసి బీఎల్ఓలకు అందజేయాలి

జడ్చర్ల, 12 జూలై (ప్రజా జ్యోతి ):ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమంలో భాగంగా బీఆర్ఎస్ మండల నాయకులు ఆదివారం జడ్చర్ల మండలంలోని స్టేషన్ తండా, గోలపల్లి, ఈర్లపల్లి, నల్లరాళ్లగడ్డ తండా, చౌటగడ్డ తండా గ్రామాల్లోని బూత్ లెవల్ ఏజెంట్లను (బీఎల్ఏలు) కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ డా. కోడ్గల్ యాదయ్య మాట్లాడుతూ, ప్రతి గ్రామంలోని బీఎల్ఏలు ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి స్థాయిలో నింపించి, సంబంధిత బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓలు) సకాలంలో అందజేయాలని సూచించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన అన్నారు. ఓటర్ల వివరాల నమోదు సమయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ కార్యక్రమం విజయవంతం కావడానికి బీఎల్ఏలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రఘుపతి రెడ్డి, శివలింగం, రాందాస్, శ్రీను నాయక్, శ్రీపతి గౌడ్, పురుషోత్తం, రాజేందర్ రెడ్డి, కోటేష్ తదితర నాయకులు పాల్గొని బీఎల్ఏలకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందించారు.

# సర్ పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డిఓ

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో నిర్వహించనున్న సర్ కార్యక్రమాన్ని కొల్లాపూర్ ఆర్డిఓ బన్సీలాల్ ఈ ఆర్వో ఆదివారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న దరఖాస్తుల స్వీకరణ ఓటర్ జాబితా సవరణలు రికార్డ్ నిర్వాహరణ ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆర్డీవో బన్సీలాల్ మాట్లాడుతూ సర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా నియమనిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు అర్హులైన ప్రతి ఓటర్ కి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దరఖాస్తులను త్వరగా తిన పరిశీలించి నమోదు చేయాలని అధికారులు ఆదేశించారు ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఖాజమైనుద్దీన్ బి ఎల్ ఓ లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

## - గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**దేవరకద్ర, 12 జూలై (ప్రజా జ్యోతి ):**
వనపర్తి జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పరాజ్, అన్వర్ ఉల్లా, వాజిద్, షకీల్, ముషరఫ్‌తో పాటు పెద్ద సంఖ్యలో మైనారిటీ సోదరులు, కనిమెట్ట గ్రామ మాజీ సర్పంచ్ నర్సుల బాలయ్య, గాధం కేశవులు తదితరులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్, ఆల ప్రీతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీలో చేరాలనుకునే వారిని పోలీసుల ద్వారా బెదిరిస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు తమకు నచ్చిన పార్టీలో చేరే స్వేచ్ఛ ఉండాలని, పోలీసుల జోక్యం సరికాదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, రెండున్నరేళ్ల పాలనలో ప్రజలకు చేసిన అభివృద్ధిని చెప్పాలని సవాల్ విసిరారు. తాము అధికారంలో ఉన్న సమయంలో దేవరకద్ర నియోజకవర్గంలో రెండు మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించామని పేర్కొన్నారు.ప్రభుత్వం రైతుబంధు అమలులో విఫలమైందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు జరగలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చర్చించాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. కొత్తగా పార్టీలో చేరిన వారిని పాత, కొత్త అనే తేడా లేకుండా అందరూ కలుపుకొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యమని పేర్కొన్నారు.

# రూ.1,775 కోట్ల రహదారి పనులకు రేపు శంకుస్థాపన..

## - ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మంత్రులు కోమటిరెడ్డి, జూపల్లి పర్యటన




**మహబూబ్‌నగర్, 12 జూలై (ప్రజా జ్యోతి బ్యూరో):**
ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.1,775.51 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రహదారుల విస్తరణ, అభివృద్ధి పనులకు సోమవారం రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపనలు చేయనున్నారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హ్యామ్) ఫేజ్-1 కింద నాలుగు ప్యాకేజీల్లో చేపట్టనున్న ఈ పనులకు మంత్రులు భూమిపూజలు నిర్వహించనున్నారు.

**పర్యటన వివరాలు:**
ఉదయం 9 గంటలకు నారాయణపేట జిల్లా మక్తల్‌లో రూ.573 కోట్ల వ్యయంతో చేపట్టనున్న మహబూబ్‌నగర్--1 ప్యాకేజీ రహదారి పనులకు శంకుస్థాపన చేస్తారు.అనంతరం గద్వాల జిల్లా ధరూర్ మండలంలోని గద్వాల--రాయచూర్ రహదారిపై రూ.339.39 కోట్లతో చేపట్టనున్న మహబూబ్‌నగర్--2 ప్యాకేజీ పనులకు భూమిపూజ నిర్వహిస్తారు. మధ్యాహ్నం వనపర్తి పట్టణంలోని జడ్చర్ల రోడ్డులో రూ.359.09 కోట్లతో చేపట్టనున్న వనపర్తి--2 ప్యాకేజీ పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం కొల్లాపూర్ నియోజకవర్గంలోని ఎల్లూరు గ్రామం వద్ద కొల్లాపూర్ --మొలచింతలపల్లి మార్గంలో రూ.504.03 కోట్లతో చేపట్టనున్న వనపర్తి--1 ప్యాకేజీ రహదారి పనులకు భూమిపూజ నిర్వహించనున్నారు. ఈ నాలుగు ప్యాకేజీల ద్వారా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రధాన రహదారుల అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదల, ప్రాంతీయ అనుసంధానం బలోపేతం కావడంతో పాటు ప్రజలకు మెరుగైన రహదారి సదుపాయాలు అందనున్నాయి.

# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

## అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ

మిడ్జిల్/మహబూబ్‌నగర్, 12 జూలై (ప్రజా జ్యోతి బ్యూరో): ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను జడ్చర్ల ఎన్నికల నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి (ఈఆర్ఓ), రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ ఆదివారం మిడ్జిల్ మండలంలోని పలు పోలింగ్ కేంద్రాల్లో పరిశీలించారు.

ఈ సందర్భంగా వేముల గ్రామంలోని పోలింగ్ కేంద్రం నెం. 258, వెలుగోముల గ్రామంలోని పోలింగ్ కేంద్రం నెం. 239, బైరాన్‌పల్లి గ్రామంలోని పోలింగ్ కేంద్రం నెం. 231లను సందర్శించి డిజిటలైజేషన్ పనుల పురోగతిని సమీక్షించారు. పరిశీలనలో ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పురోగతి ఆశించిన స్థాయిలో లేకపోవడాన్ని గమనించిన అదనపు కలెక్టర్, ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఎన్యుమరేషన్ ఫారాన్ని బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఎస్ఐఆర్--2026 కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓ/తహసీల్దార్, బీఎల్ఓ సూపర్వైజర్, గ్రామ సర్పంచ్, బీఎల్ఓలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## వర్షాకాలంలోనూ భానుడి ప్రతాపం



**చిన్నంబావి, 12 జూలై, (ప్రజా జ్యోతి)**
వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ చిన్నంబావి మండలంలో ఎండ తీవ్రత ఏమాత్రం తగ్గడం లేదు. ఆదివారం మధ్యాహ్నం భానుడు నిప్పులు చెరిగినట్లు మండడంతో రహదారులు ఎండా కాలాన్ని తలపించేలా నిర్మానుష్యంగా కనిపించాయి. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావడానికి వెనుకాడారు. సాధారణంగా ఈ కాలంలో మేఘావృత వాతావరణం, చిరుజల్లులు ఉండాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా మండుతున్న ఎండలు ప్రజలను ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. ఎండ తీవ్రత కారణంగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడగా, చల్లని పానీయాల దుకాణాల వద్ద రద్దీ మళ్ళీ కనిపించింది. వర్షాలు లేక ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సాగు పనులు ఆలస్యం అవుతుండడంతో ఇటు రైతుల్లోనూ ఆందోళన నెలకొంది. వర్షాకాలంలోనూ ఎండాకాల వాతరం కొనసాగుతుండటం ప్రజలలో ఆందోళన కలిగిస్తుంది.

## ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు ఘన సన్మానం



**మహబూబ్‌నగర్, 12 జూలై (ప్రజా జ్యోతి బ్యూరో):**
మహబూబ్‌నగర్ నగరంలోని శేషాద్రి నగర్‌లో ఆదివారం నిర్వహించిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల జనరల్ బాడీ సమావేశం సందర్భంగా ఇటీవల పదవీ విరమణ పొందిన ఉద్యోగులను ఆర్టీసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్టీసీ అభివృద్ధికి విశ్రాంత ఉద్యోగులు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో చురుకుగా పాల్గొంటూ యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు భాస్కరాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీను, కార్యదర్శి టీఎస్ఎస్ రెడ్డి, వెంకటయ్య, విజయ్ బాబు, ఏ.ఎస్. రెడ్డి, సుల్తాన్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆర్.టి.సి సిబ్బంది

**నగర్ కర్నూల్ : జూలై 12 (ప్రజా జ్యోతి)**
నాగర్ కర్నూల్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో ఓ ప్రయాణకుడు మరిచిపోయిన బ్యాగును కండక్టర్ డ్రైవర్ గుర్తించి భద్రపరిచి బ్యాగులోని ఎనిమిది వేల నగదు,కారు తాళాలు ఇతర వస్తువులను యధాతధంగా డిపోలో అప్పగించారు.టికెట్ ఆధారంగా యజమానిని గుర్తించి డిపో మేనేజర్‌యాదయ్య సమక్షంలో బ్యాగులు ప్రయానికునికి అందించారు.సిబ్బంది నిజాయితీని ప్రయాణికులు అభినందించారు.

